# ఆట (గల్పిక)

పానుగోటి కృష్ణారెడ్డి



ఆ రోజు పత్రికలు చదివిన పాఠకులందరికీ ఒకటే ఆశ్చర్యం!

"రెడ్ రైస్! గ్రీన్ రైస్! ఎల్లోరైస్..."

ప్రజలందరికీ, అన్నం తెల్లగా వుంటుంది అని తెలుసు తప్ప మరో రంగులో వుండడానికి అవకాశం వుంటుందన్న వూహ కూడా లేదు, రాదు. కాబట్టి ఆ రోజు పత్రికలలో వచ్చిన ప్రకటన ఆశ్చర్యం గొల్పింది.

"ఇప్పటివరకు మల్లెపూవుల్లాంటి తెల్లని రైస్‌తో విందులు ఆరగించిన ప్రజలారా, మీరు కోరుకున్న రంగుల్లో, అత్యంత రుచికరంగా వుండే భోజనం కోసం మా ఎ టు జడ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్‌లో భోం చేయండి. భారతదేశం అంతటా శాఖలు కలిగిన మా గ్రూప్ హోటల్స్‌లో బస చేయండి రంగు రంగుల రైస్‌తో ఆనందంగా భోంచేయండి".

ఇదీ ఆ ప్రకటన సారాంశం. దేశం అంతా ఆశ్చర్యపోయింది.

ఆ తరువాత ఆ హోటల్స్ మీద ఎగబడ్డారు జనం. ఆ దెబ్బతో మిగతా హోటల్స్ అన్నీ మూతబడే పరిస్థితి ఏర్పడింది. హోటల్స్ యజమానులంతా తాము చందాలిచ్చి గెలిపించిన ప్రతినిధుల్ని వేడుకున్నారు, ఈ గండం నుంచి గట్టెక్కించమని. ప్రజా ప్రతినిధులంతా తమ నాయకుణ్ణి కలిశారు. సుదీర్ఘ చర్చల అనంతరం, ఆ నాయకుడుగారు ఆ గ్రూప్ ఆఫ్ హోటల్స్ యజమానిని పిలిచి సర్దుబాటు చర్చలు జరిపి, "ఆ రంగు రావడానికి కలిపిన కెమికల్స్ (కలర్స్) రహస్యం మిగతా వాళ్ళకు కూడా చెప్పండి లేదా మా బావమరిదితో కలిసి ఆ కలర్స్ తయారుచేసే ఫ్యాక్టరీ పెట్టండి. మీకు అన్ని హక్కులు, లైసెన్సులు, మీరు పైసా పెట్టుబడి పెట్టకుండా బ్యాంకులతో డబ్బులు ఇప్పిస్తాం. అవసరం అయితే మల్టీ నేషనల్ కంపెనీలతో వాటాలు కుదుర్చుకోండి" అన్నాడు. ఎ టు జడ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ యజమాని గొణిగాడు.

"...లేకపోతే నిషేధిస్తాం."

"అంతపని చెయ్యొద్దు. మీ బావమరిదికి అలాగే వాటా ఇస్తాం" అని చెప్పి ఒప్పందాలు ఖరారు చేసుకుని వెళ్ళిపోయాడు.

ప్రొడక్ట్ మార్కెట్లోకి విడుదలయింది.

అన్ని హోటళ్ళల్లోనూ ఇప్పుడు రంగు రంగుల భోజనం తప్ప వైట్ రైస్ దొరకడం లేదు. కొంతమంది ఇళ్ళలో కూడా ఈ కలర్ రైస్ వాడడం ప్రారంభించారు.

కొద్ది రోజులు గడిచేసరికి అన్నం తెల్లగా వుంటుంది అనే విషయమే మరచిపోయారు కొందరు పట్టణ వాసులు.

కొన్ని నెలలు గడిచాయి.
హాస్పిటల్స్ పట్టకుండా రోగులు.
ప్రతి ఒక్కడికీ ఏదో ఒక జబ్బు.
వింత వింత వ్యాధులు
జనాలు గోలగోల
ప్రతిపక్షాలు రచ్చరచ్చ.
పత్రికలు లబో దిబో

నాయకుడు ఈ అనారోగ్యాలకు కారణం అన్వేషించడానికి ఓ నిపుణుల కమిటీని నియమించాడు.

ప్రజలు భయపడవద్దని, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం వుందని కొన్ని కోట్లు ఖర్చుపెట్టి ప్రచారం చేయించాడు

ప్రజలు కాస్త శాంతించారు.

ఈ లోగా నిపుణుల కమిటీ 'పాము చావకుండా కర్ర విరక్కుండా' రిపోర్టు తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించింది. ఎంత మాచాయగా చెప్పినా ఆ రిపోర్టు మాశాక ప్రభుత్వం గొంతులో వెలక్కాయ పడింది.

రైస్‌లో వాడే కలర్స్ వల్లే ఈ జబ్బులు వస్తున్నాయని, ఈ కలర్స్ వాడడం అత్యంత ప్రమాదకరమని, వెంటనే నిషేధించాలని ఆ రిపోర్టు సారాంశం.

ఆ రిపోర్టు తొక్కిపెట్టింది ప్రభుత్వం. ప్రతి. పక్షాలకు ఆ రిపోర్టులో ఓ కాగితం దొరికింది. ఓ పత్రిక దాన్ని ప్రచురించింది. ఇక ప్రతిపక్షాలు గోలగోల! రిపోర్టును వెల్లడి చేయమని.

నాయకుడు - అలాంటిదేమీ లేదని ప్రకటనలు చేశాడు. ప్రజలు నమ్మలేదు. "దేశ భద్రత దృష్ట్యా ఆ రిపోర్టును వెల్లడి చేయకూడదు. నన్ను నమ్మండి. దేవుడు సాక్షిగా చెబుతున్నాను" అని కన్నీరు మున్నీరవుతూ ప్రకటనలు చేశాడు. కొన్ని కోట్ల ప్రభుత్వ ఖర్చుతో ప్రచారం చేశాడా విషయాన్ని. ప్రజలు అతని ఏడుపు ముఖం చూసి నమ్మారు. నాయకుడు కాస్త శాంతించాడు. కానీ ప్రక్కనున్న వాళ్ళు చెప్పారు. చూస్తూ వురుకుంటే జనాలు ఛస్తారని. కార్యక్రమాలు స్తంభించిపోయేలా వుంటే, ఇలాకాదని ఉద్యోగుల మీద 'ఆరోగ్య పన్ను' విధించాడు మరుసటి బడ్జెట్‌లో. కాలం గడుస్తోంది కాని ఫలితం పెద్దగా కనిపించలేదు.

కలర్స్ వాడకంపై కొన్ని ఆంక్షలు విధించాడు. రంగు వచ్చేంత మాత్రమే పరిమితంగా వాడాలని, దాని గాఢత తగ్గించాలని ఆజ్ఞలు జారీ చేశాడు. ప్రొడక్ట్ గాఢత తగ్గించిందీ లేనిది గమనించడానికి ఓ డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటుచేశాడు. మొత్తం సిబ్బంది ఏడు వేల ఆరు వందల ముప్పై మంది. వాళ్ళ జీతాలకు నెలకు కోటీ అరవై లక్షలు. నిర్వహణకు మరి కొంత...

ప్రభుత్వానికి పెద్ద అదనపు భారం పడింది. మిగతా ఉద్యోగులు సరిగ్గా పని చేస్తున్నారా లేదా అని ఓ రహస్య విచారణ కమిటీ వేశాడు.

ఉద్యోగులు స్వల్పంగా లంచాలు తీసుకున్నా సరిగ్గానే పని చేస్తున్నారని వినియోగదారులే ఎక్కువ రంగు కోసం అంతకు ముందు కన్నా రెండు మూడు రెట్లు ఎక్కువగా వాడుతున్నారని తెలిపింది.

హోటళ్ళలోనూ, రెస్టారెంట్స్‌లోను ఆహార పదార్థాలపై ఈ రంగులు ఎక్కువ మోతాదులో వాడకుండా చూసేందుకు దేశ వ్యాప్తంగా ఉద్యోగుల్ని నియమించారు.

వీళ్ళ జీతాల కోసం ప్రభుత్వంపై కొన్ని కోట్ల రూపాయిల భారం పడింది కానీ ఫలితం లేకపోయింది.

గోరు చుట్టుపై రోకలిపోటు అన్నట్టు హోటళ్ళ వాళ్లంతా దేశ వ్యాప్తంగా బంద్ చేశారు. ఈ కొత్తగా

వచ్చిన ఉద్యోగుల్ని ఎంత లంచమిచ్చినా సంతృప్తి పరచ లేకపోతున్నామని వీళ్ళ పీడ వదిలించాలని.

— ఈ విషయాలన్నింటిపై కూలంకషంగా దర్యాప్తు జరపమని ప్రభుత్వం ఓ కమిటీ వేసింది.

ఈ రంగులవల్ల మానవ దేహానికి ఎంత హాని జరుగు తుందో వివరిస్తూ ఓ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ వ్యాసం వ్రాశాడు. వ్యాసం అచ్చయిందో లేదో ప్రతి పక్షాలు గొడవ గొడవ చేశాయి. దేశ వ్యాప్తంగా బంద్‌కు పిలుపు నిచ్చాయి.

నాయకుడు తన పార్టీ కార్యకర్తల్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ — ప్రతిపక్షాల ఈ దుశ్చర్యల్ని ఎదుర్కోమని పిలుపు నిచ్చాడు. మరునాడు నాయకుని అభిమానులు ఆ ప్రొఫెసర్‌కు గుండు చేసి, బొట్లుపెట్టి గాడిద మీద వూరేగించారు. ఆ వార్త పత్రికలలో వచ్చింది.

ప్రతిపక్షాలు గొడవ చేశాయి.

న్యాయ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. రిపోర్ట్ వచ్చాక, ఆ ప్రొఫెసర్ అరాచకాలకు, దుశ్చర్యలకు, వ్యక్తిగత దుష్ప్రవర్తనకు అతన్ని సస్పెండ్ చేసింది.

పత్రికలన్నీ ఈ వ్యవహారాలను ఎండకడుతూ వ్యాసాలు వ్రాశాయి. రంగుల్ని నిషేధించమని ప్రద ర్శనలు జరిపారు మేధావులు. సామాన్య జనాలకు ఇదేం పట్టలేదు. అందుకే వారి నుద్దేశించి నాయకుడు ప్రసంగిస్తూ, "ఈ రంగుల ఉత్పత్తికి మల్టీ నేషనల్ కంపెనీతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని, ఇప్పుడు వీటి మీద నిషేధం విధిస్తే గొడవలు అవుతాయని, అంతర్జాతీయ సంబంధాలు దెబ్బ తింటాయని, దేశ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అవుతుందనీ, అంతర్జాతీయ సంబంధాలు దెబ్బతిని యుద్ధానికి దారి తీసినా దారి తీయవచ్చని కన్నీరు మున్నీరుగా విలపిస్తూ వివరించాడు. చివరలో తనని నమ్మమని దేవుని మీద, వాళ్ళ అమ్మ మీద, వాళ్ళ అబ్బాయి మీద ప్రమాణం చేశాడు. సనిలో సనిగా అసలే నీరసంగా వున్న ప్రతిపక్షాలను తిట్టి పోశాడు. క్యూల దగ్గర, నీళ్ళకుళాయిల దగ్గర రోజూ బూతులు తిట్టుకునే స్త్రీలు ఆ తిట్లకు దిమ్మదిరిగి పోయారు. మనం నేర్చుకోవాల్సింది ఇంకా చాలా వుంది అనుకున్నారు.

> "ఏంటబ్బా ఇది! విచిత్రంగా వుందే. పాము పెట్టెలో ఫోన్ పరుపు వుంది!"
>
> "ఇది రెండు మూడు సినిమాలలో యాక్ట్ చేసింది. అప్పట్నుంచి పట్టి పెట్టెలో పడుకో పెడితే బుసకొడుతూ బయటకి వచ్చేస్తుంది."
>
> —పి. విమల

ఈ నేపథ్యంలో ఓ అస్మదీయుడు ఓ వ్యాసం వ్రాశాడు, ఈ కలర్స్ ఎంతో మంచివని. దీనివల్ల మను షులకు ఎంతో మంచి జరుగుతుందని. ఆహారం ఆకర్షణీ యంగా మంచి రంగుల్లో వుండడంవల్ల అంతా ఎక్కువ ఆహారం తింటారని, తద్వారా బాగా పుష్టిగా శక్తితో ఏ వ్యాధులు లేకుండా వుంటారని — అయితే ఈ కలర్స్ ప్రమాదకరమైనవని జరిగే ప్రచారం వల్లే ఎక్కువ ప్రమాదం అని, దీనివల్ల వాళ్ళు మానసికంగా దెబ్బతిని తద్వారా శారీరక ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారని, కాబట్టి వెంటనే వీటిమీద చెలరేగే విమర్శలను నిషే ధించాలని" వ్రాశాడు.

నాయకుడికి ఈ వ్యాసం భలే నచ్చింది.

తన ఉపన్యాసానికి, ఈ వ్యాసాన్ని జతచేసి, తన ఫోటోతో సహా విపరీతంగా ప్రచారం చేశాడు, కొన్ని కోట్లు ఖర్చు పెట్టి.

ప్రజలు ఆనంద పడ్డారు.

వ్యాసం వ్రాసిన వ్యక్తికి ఆ సంవత్సరం ఓ గొప్ప అవార్డు నిచ్చారు. అతని సేవలు దేశానికి చాలా అవసరమని అదేదో పెద్ద పదవినిచ్చారు.


# ఉత్తర భారత యాత్రలు

మీరు క్రొత్తఢిల్లీ విచ్చేసినపుడు "హోటల్ సదరన్"లో బస చేయండి. రోజుకు రూము అద్దె రూ. 90-120 గ్రూపులకు తక్కువ రేట్లలో వసతి. ఉత్తమమైన దక్షిణభారత శాకాహార భోజన వసతులు, రైల్వే స్టేషన్ విమానాశ్రయముల నుండి హోటలుకు రవాణా సౌకర్యములు గలవు. **సదరన్ ట్రావెల్స్** క్రొత్త ఢిల్లీ నుండి ఈ క్రింది ప్రదేశములకు బస్సులు నడుపుచున్నది.

| సం. | యాత్రాస్థలం | సమయం చార్జీ | బయలుదేరు సమయం |
|---|---|---|---|
| 1. | అలహాబాద్-వారణాసి-గయ-అయోధ్య-హరిద్వార్- హరిద్వార్-రిషీకేష్ | 6రో॥రు.600 | ప్రతి సోమవారం |
| 2. | ఆగ్రా-తాజ్‌మహల్-జైపూర్-మధుర-హరిద్వార్ -రిషీకేష్- ముస్సోరీహిల్ | 4రో॥రు.450 | ప్రతిసోమవారం. |
| 3. | జమ్ము-వైష్ణవదేవి-శ్రీనగర్(కాశ్మీర్)- గుల్మార్గ-పహల్‌గావ్ కురుక్షేత్రం | 9రో॥రు.750 | ప్రతి శుక్రవారం |
| 4. | బద్రినాథ్-కేధార్‌నాథ్-గంగోత్రి-యమునోత్రి- హరిద్వార్ మొ॥ | 13 రో॥ రు. 1300 | ప్రతి2వశుక్రవారం |
| 5. | బద్రినాథ్-కేథార్‌నాథ్-హరిద్వార్ | 7రో॥రు.650 | ప్రతి శుక్రవారం |

మరియు ఆగ్రా, ఢిల్లీ, జైపూర్, హరిద్వార్ మొదలగు ప్రదేశములకు ఢిల్లీనుండి సూపర్ డీలక్స్ వీడియో బస్సులు వెళ్ళుచున్నవి **రిజర్వేషన్లకై** మద్రాసు, హైదరాబాద్, క్రొత్త ఢిల్లీ లోని మా ఆఫీసులను సంప్రదించండి.

**SOUTHERN TRAVELS (Regd.)**

**(Winners of Transworld GOLD MEDAL for the Meritorious Services)**

హోటల్ హారా బిల్డింగ్, మద్రాసు సెంట్రల్ ఎదురుగా,
మద్రాసు-3, ఫోన్: 31553.
హోటల్ అయోధ్య బిల్డింగ్, లక్డికాపూల్, హైదరాబాద్-4, ఫోన్: 227233.

**హోటల్ సదరన్**
**సదరన్ ట్రావెల్స్**

ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ.
18/2, ఆర్యసమాజ్ రోడ్, కరోల్‌బాగ్, న్యూఢిల్లీ,
ఫోన్: 5722210, 5739508